70th Republic Day Celebrations at Dravidian University

26.01.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 70వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచలయ్య నూతన పరిపాలనా భవనం ముందు వున్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఓపెన్ ఎయిర్ స్టేడియం ముందు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచలయ్య గారు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం గణతంత్ర్య దినోత్సవం రోజున 1950లో అమలులోకి వచ్చిందన్నారు. మన దేశ నాయకులైన గాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, భగత్‌సింగ్, లాల్‌బహదూర్ శాస్త్రి, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు మొదలైన వారు స్వాతంత్ర్యం కోసం పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారు మన రాజ్యాంగానికి మూలస్తంభాలైన సమన్యాయము, స్వాతంత్ర్యము, సమానత్వము ఈ సమాజానికి ఆయువుపట్టు అని భారతదేశ చరిత్రలో ఈ రోజుకు సముచిత స్థానంవుందన్నారు. భారతదేశానికి 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యము వస్తే పరిపూర్ణ స్వాతంత్ర్యము అప్పటి నుంచి బ్రిటీష్ చట్టం 1935ను అనుసరిస్తూ వచ్చాయమన్నారు. కానీ మన భారతదేశ రాజ్యాంగము 1950 జనవరి 29న అమలులోనికి వచ్చిన అనంతరం ఈ రోజును గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. బుద్ధుని మాటలను ఉటంకిస్తూ ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నట్లు తెలిపారు. నీ పుట్టుక నీ గురించి కాదు మని మన పుట్టుక ఇతరుల బాగు కోసం సమాజం కోసం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

BASAVA BHAVAN